# స్నేహ షివిర్

## పరిచయం

- స్నేహ షివిర్ అనేది పోషకాహార లోపం మరియు ఎదుగుదల లేని పిల్లల సంరక్షణ కోసం ప్రణాళిక చేయబడిన కార్యకలాపం. (అనగా కొంచెంగా, మధ్యస్థంగా మరియు తక్కువ బరువు అతి ఎక్కువగా ఉన్న 5 సంవత్సరాల లోపు పిల్లలు).
- అత్యధిక భారం గల 200 జిల్లాలు లక్ష్యంగా జోక్యం చేసుకున్న కార్యక్రమం.
- ప్రధానమైన కార్యకలాపాల్లో ఇవి భాగంగా ఉన్నాయి.
    - తీవ్రమైన కౌన్సిలింగ్;
    - తల్లులు/సంరక్షకులకు శిక్షణనివ్వటం;
    - తల్లిపాల పర్యవేక్షణ
- ఫలితంపై ఆధారపడి ప్రభావాన్ని కొలవతగ్గ ఒక నిర్దేశిత సమయంలో కొలవతగ్గా లక్ష్యం ఉన్నది.
- 20 శాతంకి పైగా పోషకాహారం లోపం గలవారు ఉన్న బ్లాక్స్/సెక్టార్లు/క్లస్టర్స్‌లో ప్రాధాన్యత అనుసరించి అమలుచేయబడుతుంది.
- ఇది 3-4 అంగన్‌వాడి కేంద్రంల క్లస్టర్స్‌లో అమలుచేయబడుతుంది కాని ప్రతీ అంగన్‌వాడి కేంద్రంలో కాదు.
- షివిర్‌ని నిర్వహించటానికి 200 హెచ్.బి.డి.లలో 200 అదనపు అంగన్‌వాడి కార్యకర్తలు కేటాయించబడతారు.




### స్నేహ షివిర్ కోసం అవసరమైన ప్రధానమైన వస్తువులు.

- కొత్తగా పుట్టిన శిశువులు మరియు పిల్లల కోసం వేయింగ్ మెషిన్స్.
- కమ్యూనిటీని సమీకరించే సాధనాలు-కమ్యూనిటి గ్రోత్ చార్ట్స్, తల్లి బిడ్డల ప్రొటక్షన్ కార్డ్స్ మొదలైనవి.
- అవసరం ప్రకారం చార్ట్ పేపర్స్, మార్కర్స్, గ్రోత్ చార్ట్స్ మొదలైనవి.
- బరువు పెరుగుదల, రిఫరల్, హాజరు మొదలైన వాటిని తనిఖీ చేయటానికి ఎస్.సి.సి.ఎస్. రిజిస్టర్ చేయాలి.
- వంట పాత్రలు మరియు గిన్నెలు మరియు చెంచాలు (లభించకపోతే వీటిని సంరక్షకుల ఇళ్ల నుంచి తీసుకురావాలి).
- నీటిని నిల్వ చేసే సదుపాయం మరియు శుభ్రమైన మరియు సురక్షితమైన నీటికి ఏర్పాట్లు.
- నెయిల్ కటర్.
- సబ్బు మరియు తువ్వాలు.
- మందుల కిట్.
- ప్రదర్శన బోర్డ్స్, స్కోర్ బోర్డ్స్ మరియు ఇతర ఐ.ఈ.సి. సామగ్రిలు.

## న్యూట్రిషన్ కౌన్సిలింగ్ మరియు చైల్డ్ కేర్ సెషన్స్ (ఎన్.సి.సి.ఎస్.)



- ఎన్.సి.సి.ఎస్. అనేది 12 రోజుల పునరావాస కార్యక్రమం.
- పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు చెందిన కొంతమంది ఎంపిక చేయబడిన తల్లులతో ఇది నిర్వహించబడుతుంది.
- ఎన్.సి.సి.ఎస్.ల కింద కార్యకలాపాలు మరియు సేవల క్రమం:
    - బరువు నమోదు చేయటం (ప్రారంభ బరువు మరియు చివరిసారిగా నమోదు చేసిన బరువు).
    - డీ-వార్మింగ్ మరియు ఐఎఫ్ఏ ఇచ్చుట.
    - అదనంగా అక్కడికక్కడే వేడిగా వండిన భోజనం అందచేయటం (**300-400 కిలో క్యాలరీలు మరియు 18 గ్రా మాంసకృత్తులు**).
    - సరైన పద్ధతులను అవలంబించిన తల్లుల అనుభవాలను పంచుకొనుట ద్వారా నేర్చుకొనుటకు ఫీడింగ్ సమావేశాలు జరపబడటం.
    - సంరక్షణ పద్ధతులపై కౌన్సిలింగ్.
    - కేసు నిర్వహణ మరియు సరిపడ బరువు పెరగుదల గురించిన అంచన.
    - వైద్య మద్దతు మరియు నివేదన.
        - నిత్యం ఉండే సేవలు-టీకాలు, విటమిన్ ఏ మరియు ఐరన్ ఫోలిక్ యాసిడ్ అనుబంధ ఆహారం.
        - అనుబంధ నర్స్, మంత్రసాని/మెడికల్ ఆఫీసర్చే ఆరోగ్య పరీక్షలు మరియు సరైన చికిత్స ఏదైన సరే.
        - అనుబంధ నర్స్, మంత్రసాని/గుర్తించబడిన సామాజిక ఆరోగ్య కార్యకర్త/మెడికల్ ఆఫీసర్లచే వైద్యపరమైన సమస్యల కోసం నివేదన సేవ.
    - తదుపరి 18 రోజుల గృహ సంరక్షణ తనిఖీ చర్య.
    - **6-9 సమావేశాల తర్వాత (నెలలు),** పిల్లలు ఎవరూ కూడా ఎస్యుడబ్ల్యూగా లేకుండా మరియు అక్కడ కొత్తగా ప్రవేశించిన వారు లేకుండా ఉండేంత వరకు ఒక గ్రామంలో ఎన్.సి.సి.ఎస్. ఒక ఏడాదిపాటు మూడు నెలలకు ఒకసారి నిర్వహించబడవచ్చు.

### అంగన్‌వాడి కార్యకర్త పాత్ర

- కొంచెంగా, మధ్యస్థంగా, ఎక్కువగా బరువు తక్కువ గల పిల్లల్ని గుర్తించటం.
- సి.డి.పి.ఓ.కి తెలియచేయటం మరియు ఈ బరువు తక్కువ గల పిల్లల జాబితాని పంపించటం.
- పిల్లల బరువు చూడటంలో సి.డి.పి.ఓ.కి సహాయపడటం.
- న్యూట్రిషన్ కౌన్సిలింగ్ మరియు చైల్డ్ కేర్ సమావేశాలు నిర్వహించటం (లేదా స్నేహ షివిర్ శిబిరం).
- పిల్లలతో వచ్చిన సంరక్షకుల్ని ఆహ్వానించటం, హాజరు తీసుకోవటం.
- భోజనం చేయటానికి ముందు మరియు తర్వాత పిల్లల చేతుల్ని సంరక్షకులు శుభ్రం చేసేలా హామీవహించటం.
- పిల్లలకు ఆహారాన్ని అందించటంలో తల్లులు లేదా సంరక్షకులకు సహాయపడటం.
- వైద్యపరమైన సమస్యలతో తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల్ని అనుబంధ నర్స్, మంత్రసాని/వైద్య అధికారులకి సూచించటం.
- ఆరోగ్యం మరియు పోషకాహార సమావేశం కోసం ఆ రోజు అంశాన్ని చర్చించటం.
- తమ అనుభవాల్ని పంచుకోవటానికి ఆరోగ్యవంతమైన పిల్లలు గల తల్లుల్ని గుర్తించటం.
- శిబిరంలో పాల్గొన్న పిల్లల తల్లుల ఇళ్లని సందర్శించటం మరియు తదుపరి వాటి కొనసాగించేలా చేయటం.
- షివిర్ నివేదికలు తయారు చేయటం.